భగవంతుడి అనుగ్రహంతో సంకల్పం సిద్ధించాలి

మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

నర్సాపూర్‌లోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే హరీశ్ రావు

సిద్దిపేట, ఏప్రిల్ 28: హనుమంతుని అనుగ్రహంతో సంకల్పం సిద్ధించాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రమైన సిద్దిపేటలోని టీచర్స్ కాలనీలో నూతనంగా ప్రతిష్ఠాపన జరిగిన శ్రీ కార్యసిద్ధి వీరాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని రెండో వార్డు నర్సాపూర్ రేణుకా ఎల్లమ్మ దేవి అష్టమ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా ఆలయ కమిటీల సభ్యులు నిర్వాహకులు పాల్గొన్నారు.

పోచమ్మతల్లి దయతో..

సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 28 : పోచమ్మ తల్లి దయంతో ప్రజలంతా బాగుండాలని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండలంలోని బుస్సాపూర్ పోచమ్మ తల్లిని, రావురూకుల గ్రామంలోని ముత్యాల పోచమ్మతల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రావురూకుల, బుస్సాపూర్ గ్రామాలకు వచ్చిన మాజీ మంత్రికి ప్రజలు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. మాజీ మంత్రి వెంట సుడా మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ప్రభాకర్ వర్మ, బీఆర్ఎస్ సిద్దిపేట రూరల్ మండలం అధ్యక్షుడు ఎర్ర యాద య్య, ఉడుత మల్లేశం, రావురూకుల తాజామాజీ సర్పంచ్ కవితా రవీందర్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

బుస్సాపూర్‌లో బొట్టుపెట్టి స్వాగతం పలుకుతున్న ఆడపడుచులు

కమాన్ నిర్మాణానికి భూమిపూజ

గజ్వేల్, ఏప్రిల్ 28 : అంగడిపేట హనుమాన్ దేవాలయ కమాన్ నిర్మాణానికి ఆదివారం ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎన్నీ రాజమౌళి కమాన్ నిర్మాణ దాతలు, హనుమాన్ భక్తబృందం సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్, పురోహితులు నందబాలశర్మ, మురళీమోహన్‌శర్మ, నవీన్ పంతులు, నాయకులు శంకరయ్య, ఎన్నీ శ్రీను, విజయ్, లచ్చలు, శ్రీనివాస్, దామోదర్, ప్రవీణ్, ప్రభాకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, నాయకులు

సామాజిక న్యాయ ఎజెండాను అమలు చేయాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న శంకర్

గజ్వేల్, ఏప్రిల్ 28 : భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో అసమానతలను రూపుమాపడానికి సామాజిక న్యాయ ఎజెండాను అమలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జాతీయ కార్యదర్శి శంకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహించిన 'కేంద్ర ఎన్నికలు దళితుల అకాంక్షలు' అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్య, వైద్యాన్ని ప్రైవేటీకరణ నుంచి కాపాడి 20 శాతం చొప్పున నిధులు కేటాయించాలన్నారు. ఎస్సీ, ఎసీలపై అత్యాచారాల నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, 41సీఆర్‌పీని రద్దు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎగొండస్వామి, మానవ హక్కుల వేదిక నాయకులు మల్లేశం, దళిత ఉద్యోగుల ఐక్య వేదిక నాయకులు పి.ఎల్లయ్య, కాశీం, భాస్కరాచారి, కనకప్రసాద్, రాజు, చంద్ర య్య, ఎల్లం, న్యాయవాది రాజు, తదితరులు పాల్గొన్నారు.

'మల్లన్న'కు భక్తుల మొక్కులు

ఆలయ గోపురం వద్ద భక్తుల సందడి

చేర్యాల, ఏప్రిల్ 28 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రంలో ఆదివారం భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. సుమారు 10 వేల మంది భక్తులు ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయవర్గాలు తెలిపారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు మరికొందరు భక్తులు స్వామి వారి నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఈవో ఏ.బాలాజీ, ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, డైరెక్టర్లు, సిబ్బంది,అర్చకులు పాల్గొన్నారు.

సజావుగా వీర శైవ ఆగమ పాఠశాల పరీక్షలు

పరీక్షలను పర్యవేక్షిస్తున్న ఆలయ ఈవో

చేర్యాల, ఏప్రిల్ 28 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రంలో కొనసాగుతున్న వీరశైవ ఆగమ పాఠశాల వార్షిక పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయని ఆలయ ఈవో బాలాజీ తెలిపారు. రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు మల్లన్న క్షేత్రంలోని తిరుమల తిరుపతి కల్యాణ మండపంలో ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆగమ సలహాదారుడు డాక్టర్ ఎం. మహంతయ్య పర్యవేక్షణలో 52 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, స్థానాచార్యుడు మల్లయ్య, ఆగమ పాఠశాల అధ్యాపకుడు వీరేశలింగం పరీక్షలు సక్రమంగా కొనసాగేందుకు కృషి చేశారు.

వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు ఆగం
- బీజేపీకి ఓటేస్తే ఒరిగేది జీరో
- ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

మర్కూక్,ఏప్రిల్ 28 : మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే కొట్లాడి అభివృద్ధి పనులకు నిధులు తెస్తడు.. ప్రశ్నించే గొంతు క అవుతాడు అని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మండలాధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, జడ్పీటీసీ మంగమ్మరాంచం ద్రం, పాండుగౌడ్, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, కృష్ణయాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని దామరకుంటలో మెదక్ అభ్యర్థి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు ఆగమయ్యాయని విమర్శించారు. గజ్వేల్ నియోజక వర్గంలో బీజేపీకి క్యాడర్ లేదన్నారు. కార్యక్రమంలో కనకయ్య, లక్కాకుల నరేశ్, సంతోష్‌రెడ్డి, పత్తిబాబు, పత్తి ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దామరకుంటలో ప్రచారం చేస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

హుస్నాబాద్‌టౌన్ : 5వ వార్డులో బీఆర్ఎస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగరవేయాలి

జగదేవ్‌పూర్, ఏప్రిల్ 28 : కారుగుర్తుకు ఓటేసి మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగరేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండలంలోని తీగుల్‌నర్సాపూర్ కొండపోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండల నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అధికార కాంగ్రెస్, బీజేపీ చెప్పే మాయమాటలు నమ్మొద్దని ప్రజలకు వివరించారు. మండల నాయకులు ఇంద్రసేనారెడ్డి, రంగారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ కవిత, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎక్బాల్, నరేశ్,యాదవరెడ్డి, కిర ణ్, సత్యం, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎక్బాల్, నాగరాజు, ఐలయ్య, రాజు, ఎగుర్లకనకయ్య తదితరులు ఉన్నారు.

జంగంరెడ్డిపల్లెలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇంటింటా ప్రచారం..

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 28 : తెలంగాణ గళాన్ని ఢిల్లీలో వినిపించే బీఆర్ఎస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. పట్టణంలోని 5వార్డులో బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, మాజీవైస్ చైర్మన్ బొలిశెట్టి సుధాకర్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎండీ అన్వర్, కౌన్సిలర్లు పెరుక భాగ్యారెడ్డి, గోవింద్ రవి, వాల సుప్రజ, కో-ఆప్షన్ సభ్యుడు శంకర్‌రెడ్డి, అయూబ్, బీఆర్ఎస్ నాయకులు పూదరి రవీందర్ గౌడ్, అయిలేని మల్లికార్జున్‌గౌడ్, కూతాటి విజయ భాస్కర్, భాషవేని రాజయ్య, గడ్డం సదానందం, గందె చిరంజీవి, డాకూరి భూపతి రెడ్డి, మేకల వికాస్, మల్లేశం తదితరులు ఉన్నారు.

కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

గజ్వేల్, ఏప్రిల్ 28: తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ సారథ్యంలో తొమ్మిదిన్నరేండ్ల కాలంలో సుభిక్షంగా ఉందని ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, గజ్వేల్‌లో జరిగిన అభివృద్ధిని చూస్తే యాభై ఏండ్ల ముందుకు పోయిందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా మండల పరిధిలోని రిమ్మనగూడ, ర్యాగట్లపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ వెంకటేశంగౌడ్, జడ్పీటీసీ మల్లేశం, వైస్ ఎంపీపీ కృష్ణగౌడ్, మండల సమన్వయ కమిటీ సభ్యులు మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, బొల్లారం ఎల్లయ్య, జ్యోతిస్వామి, నాయకులు రమేశ్ గౌడ్, అశోక్, పొట్ల యాదగిరి, బాల్‌రాజు గౌడ్, శ్రీనివాస్, దశరథ, సాయితేజ, యశ్వంత్, స్వామి, రవి, మహేశ్ ఉన్నారు.

పాల్గొన్న మాదాసు శ్రీనివాస్

తొగుటలో..

తొగుట, ఏప్రిల్ 28 : తెలంగాణకు కేసీఆర్ శ్రీరామ రక్ష అని, కేసీఆర్ పాలన లేని లోటు స్పష్టంగా కనిపిస్తున్నదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. మెదక్ ఎంపీ ఎన్నికల సందర్భంగా మండలంలోని గోవర్ధనగిరిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక హనుమాన్ దేవాలయంలో వెంకట్రామిరెడ్డి ఘన విజయం సాధించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సొసైటీ చైర్మన్ కె. హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీలు డోఖా చేసాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమాల కొమురయ్య, మాజీ సర్పంచ్ తెయేటి ఎల్లం, కో-ఆప్షన్ సభ్యులు ఎండీ కలీముద్దీన్, మాజీ మండలాధ్యక్షుడు చిలువేరి మల్లారెడ్డి, గ్రామ అధ్యక్షుడు నంట పరమేశ్వర్‌రెడ్డి, బోయిని శ్రీనివాస్, తగరం అశోక్, సూరంపల్లి స్వామి, బూత్ కమిటీ అధ్యక్షుడు గడ్డం రాఘువులు, నాయకులు దుబ్బాక కనకయ్య, ఐలయ్య, రమేశ్, పరమేశ్, గ్రామ యూత్ అధ్యక్షుడు మండల కుమార్,నంట సతీశ్‌రెడ్డి, మండల లింగం, సూతారి రాంబాబు తదితరలు పాల్గొన్నారు.



తొగుట : గోవర్ధనగిరిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కార్మిక వ్యతిరేకి బీజేపీ

సమావేశంలో మాట్లాడుతున్న చుక్కరాములు

సిద్దిపేట టౌన్,ఏప్రిల్ 28 : ఎంపీ ఎన్నికల్లో కార్మిక వ్యతిరేకి కార్పొరేట్, మతోన్మాద బీజేపీని చిత్తుగా ఓడించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సీఐటీయూ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కార్యాలయంలో 'పార్లమెంట్ ఎన్నికలు, కార్మికుల కర్తవ్యం' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్కరాములు మాట్లాడారు. దేశంలో నిరుద్యోగాన్ని పెంచింది బీజేపీ ప్రభుత్వమే అని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు కాటం మధు, కోశాధికారి భాస్కర్, సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, జిల్లా నేతలు ఎల్లయ్య, లక్ష్మి తదితరులు ఉన్నారు.

కేసీఆర్ హయాంలోనే సంక్షేమానికి పెద్దపీట

వర్గల్, ఏప్రిల్ 28: కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని వర్గల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ బాల మల్లు యాదవ్, ఎంపీపీ లతారమేశ్‌గౌడ్ అన్నారు. మండలంలోని మీనాజిపేటలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పెంటాగౌడ్‌తో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. జిల్లా కలెక్టర్‌గా వెంకట్రామిరెడ్డి చేసిన సేవలను గుర్తుచేశారు. కేసీఆర్ స్ఫూర్తితోనే రాజకీయాలకు వచ్చిన వెంకట్రామిరెడ్డిని గెలుపించుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలఫోరం అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, బీసీసెల్ అధ్యక్షుడు మురళీగౌడ్, పార్టీ ఉపాధ్యక్షుడు గణేశ్, సీనియర్ ఎంపీటీసీ జయమ్మ భీంరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు లింగ నాగరాజు, మాజీ ఎంపీటీసీ జయరాములుగౌడ్, నాయకులు సంధ్యాజాని జయపాల్‌రెడ్డి, సత్యం, కుమార్ యాదవ్, నగేశ్, కనకరాజు పాల్గొన్నారు.

వర్గల్ : మీనాజిపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పదవులకు రాజీనామా చేసి గెలువండి..

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి, ఏప్రిల్ 28 : బీఆర్ఎస్ పెట్టిన భిక్షతోనే పదవుల్లో ఉండి సకల భోగాలు అనుభవించి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని జడ్పీటీసీలక్ష్మీలింగం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట అంజిరెడ్డి అన్నారు. ఆదివారం ఎంపీపీ గజ్జల సాయిలు, పీఏసీఎస్ చైర్మన్ రాజాలింగారెడ్డి ఆరోపణలు ఖండిస్తూ బీఆర్ఎస్ నాయకులు మిరుదొడ్డిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వ్యక్తిగతంగా కాంగ్రెస్‌లోకి వెళ్లిన వారు బీఆర్ఎస్‌పై బురద జల్లడం మానుకోవాలని హితవు పలికారు. వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, ఎంపీటీసీలు నర్సింహులు, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బాల్‌రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్లు బాపురెడ్డి, సత్యనారాయణ, నేతలు కమలాకర్‌రెడ్డి, మల్లేశం, సత్యం, చిరంజీవి, బైరయ్య, కుమార్, మల్లయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఓటుతో గుణపాఠం చెప్పాలి

దారా సత్యనారాయణ

రాయపోల్, ఏప్రిల్ 28 : మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు దౌల్తాబాద్ మాజీ ఎంపీపీ,నియోజవర్గ బీఆర్ఎస్ నాయకుడు దారా సత్యనారాయణ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మల్లేశంపల్లిలో విలేకరులతో మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రలో అభివృద్ధి లేదని, కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపులో వివక్షత చూపుతుందన్నారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో పూర్తిగా రైతు వ్యతిరేఖ విధానాలకు పాల్పడుతుందని, ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన విధంగా గుణపాఠం చెప్పాలన్నారు.

గులాబీ శ్రేణుల ప్రచారం

సిద్దిపేట 43వ వార్డు కౌన్సిలర్ కాటం శోభారాణి ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులతో కలిసి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు బత్తిని రామ్‌కుమార్‌గౌడ్,కాటం లింగం, వెంకటాచారి, కాటం సుధాకర్, నేతలు నగేశ్, మహేశ్, రవి, శ్రావణి, రాణి, ఉమ, తదితరులు ఉన్నారు. -సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 28

డిపో మేనేజర్ వైఖరిపై విచారణ జరపాలి

హుస్నాబాద్, ఏప్రిల్ 28: హుస్నాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు వైఖరిపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరపాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మల్లేశ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉండే ఉదయం 5గంటల సూపర్ లగ్జరీ బస్సును రద్దును చేయడంతో పాటు డిపోకు చెందిన పలువురు కార్మికులపై కక్షగట్టి కిలోమీటర్ల దూరం పెంచి వేధింపులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. ప్రత్యేక విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గ్రామదేవతలకు బోనాలు

గురువన్నపేటలో బోనాలు తీసుకువెళ్తున్న మహిళలు

కొమురవెల్లి, ఏప్రిల్ 28 : గురువన్నపేట, ఐనాపూర్ గ్రామాల్లో గౌడసంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ కల్యాణమహోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు.

వైభవంగా అమ్మవారి విగ్రహప్రతిష్ఠాపన

ధర్మారంలో అమ్మవారి విగ్రహప్రతిష్ఠ నిర్వహిస్తున్న పురోహితులు

మిరుదొడ్డి, ఏప్రిల్ 28 : మిరుదొడ్డి మండలంలోని ధర్మారంలో ఆదివారం మహంకాళి దేవాలయంలో అమ్మవారి విగ్రహాన్ని వైభవంగా ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మహిళలు ఒడి బియ్యం సమర్పించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతనం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు, భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ వారు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

గజ్వేల్, ఏప్రిల్ 28 : వచ్చే నెల నుంచి జరిగే సీతారామ ఉమామహేశ్వర ఆలయ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్ ఆవిష్కరించారు. మే 2న జరిగే కల్యాణోత్సవానికి ఆలయ నిర్వాహకులు అన్ని రకాల ఏర్పాట్లను చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, మల్లారెడ్డి, రెగొండ, మహేందర్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, రాములు తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందజేస్తున్న గ్రామస్తులు

గజ్వేల్, ఏప్రిల్ 28 : మండల పరిధిలోని దాతర్‌పల్లి గ్రామానికి చెందిన కంటే బాలయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, భార్యకు కాలు విరిగింది. దీంతో గ్రామస్తులు, యువకులు సాయం చేసేందుకు ముందుకొచ్చి ఆ కుటుంబానికి అండగా నిలబడ్డారు. గ్రామ యువకులు రూ.10,300 నగదు 50 కిలోల బియాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. బాసు రాజు, బారు అరవింద్, తలారి స్వామి, సాయికిరణ్, యాట వేణు, తిరుపతి, మల్లేశం, వినయ్, రాజు తదితరులు ఉన్నారు.

హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్, ఏప్రిల్ 28 : హుస్నాబాద్ పట్టణంలోని జ్యోతినగర్‌కు చెందిన మొలుగూరి సురేశ్ కుమార్ ఇటీవల వడదెబ్బతో మృతి చెందగా, కుటుంబానికి 2002-03 మిత్ర బృందం, చేయూత చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు రూ.1,13,871లను అందజేసినట్లు మిత్రబృందం సభ్యుడు పంతం నవీన్ కుమార్ తెలిపారు. కౌన్సిలర్ గోవిందు రవి, బొద్దుల షేశ్ కుమార్ ఉన్నారు.

దాడిచేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

వర్గల్,ఏప్రిల్ 28 : మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి దేవస్థానంలో ఇటీవల భక్తులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని వర్గల్ మండల సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు బీఆర్ఎస్ నాయకులు బబ్బూరి శివ రాములు గౌడ్ ఒకప్రకటనలో తెలిపారు. దైవదర్శనం కోసం వచ్చేభక్తులపట్ల భవిష్యత్‌లో ఎలాంటి దాడులు జరుగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షల ఫీజు మే 6 వరకు గడువు

సిద్దిపేట ఏప్రిల్ 28 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ 2023-24 సంవత్సర డిగ్రీ మొదటి ఏడాది సెమిస్టర్ పరీక్షల నోటిఫికేషన్ ఆదివారం వెలువడిందని కళాశాల రీజినల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ విద్యార్థులు మే 6న పరీక్ష ఫీజు చెల్లించుటకు చివరి తేదీ అని చెప్పారు. ఈ విషయాన్ని విద్యార్థులు గమనించి నిర్ణీత గడవులోపు పరీక్ష ఫీజు టీఎస్ ఆన్‌లైన్ లేదా మీసేవ కేంద్రాల్లో చెల్లించాలని సూచించారు.

గిరిజన యువకుడిపై ఎక్సైజ్ అధికారుల దాడి అమానుషం

హుస్నాబాద్, ఏప్రిల్ 28: అమాయక గిరిజన యువకుడిపై ఎక్సైజ్ అధికారులు విచక్షణారహితంగా చితకబాదడం అమానుషమని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్ల వెంకటస్వామి అన్నారు. ఆదివారం ఆయన హుస్నాబాద్‌లో మాట్లాడారు. జనగామ జిల్లా తగిగొప్పుల మండలం బొత్తలపర్రె గ్రామానికి చెందిన భూక్య రవిని నాటు సారా తరలిస్తున్నాడనే నేపంతో పట్టుకుని చిత్రహింసలకు గురిచేయడం హ్యేయమైన చర్య అని అన్నారు. హుస్నాబాద్‌లోని ఎక్సైజ్‌పోలీస్‌స్టేషన్ పరిధిలో పెద్ద ఎత్తున బెల్టుషాపులను ప్రోత్సహిస్తూ అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నా పట్టించుకొని అధికారులు నాటుసారాయి పేరుతో గిరిజనులు, సామాన్యులను హింసించడం సరికాదన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు జరిగితే ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. కొలుగూరి అశోక్, సంపత్ ఉన్నారు.